# తొలిగా సంపూర్ణమైన సువార్త ప్రకటన (2:14-36)

మనం కొన్ని సార్లు, ''పేతురు - తొలి సువార్త ప్రసంగం చేశాడని'' అంటాం. ఆ వాఙ్మూలాన్ని హద్దుల్లో పెట్టాలి. ''సువార్త'' అనే పదానికి ''మంచి వార్త'' అని అర్థం.[1] మత్తయి, మార్కు, లూకా, యోహానులు ''సువార్త రచనలే'' (మార్కు 1:1 గమనించు); అంటే, వారు యేసుయొక్క జీవితం, పరిచర్యలనుగూర్చి చెప్పారు. యేసు జన్మ ''సువార్త'' గా చెప్పబడింది (లూకా 2:10; ''సువర్తమానము'' KJV). ప్రభువైన యేసు తన పరిచర్యను ప్రారంభించినప్పుడు, ఆయన సువార్త ప్రకటించారు (లూకా 4:18; మత్తయి 11:5; లూకా 7:22; 9:6; 20:1లను కూడా చూడు), ప్రత్యేకించి ''రాజ్య సువార్త''ను ప్రకటించారు (మత్తయి 4:23; యింకా చూడు 9:35; 24:14; మార్కు 1:14-15). ''దేవుని రాజ్యము'' ''సమీపమై'' యున్నదని ఆయన సువార్తను ప్రకటించారు (మత్తయి 4:17).

''సువార్త''కు, సువార్త ప్రకటనకు యిలా అనేక రిఫరెన్సులు, అపొ. 2కి ముందే ఉన్నప్పుడు, పేతురు తొలిగా ''దాని సంపూర్ణతతో'' సువార్తను ప్రకటించాడనడం శ్రేష్ఠంగా ఉంటుంది. 1 కొరింథీ. 15:1-4లో, క్రీస్తుయొక్క మరణం, సమాధి, పునరుత్థానాలనేవి సువార్త సందేశానికి గుండెవంటివని పౌలు ఉపదేశించాడు. ఈ గొప్ప సత్యాన్ని, దాని సంపూర్ణతతో - ప్రభువు పునరుత్థానులయ్యే వరకు ప్రకటించే అవకాశంలేదు. పేతురు దీన్ని అపొ. 2:14-36 తొలిసారిగా జరిగించాడు.

మత్తయి 16లో క్రీస్తును గూర్చి పేతురు తన ఒప్పుకోలును జరిగించినప్పుడు, ఈ ప్రసంగంచేసే అవకాశం అతనికి అనుగ్రహింప బడుతుందని ప్రభువు వాగ్దానం చేశారు. పేతురు ఎత్తుగా నిలిచి, తన చుట్టు ప్రక్కల పారజూచి, జనసమూహం నిమ్మళించేవరకు వేచి, ఈ గొప్ప ప్రసంగాన్ని చేయడానికి కాచుకొనియున్నట్టు అతన్ని నీ మనస్సులో చిత్రించుకో. కొన్ని వారాలకుముందే, అతడు యేసును ఎరుగనన్నాడు; ఇప్పుడు ఆయన్ను ప్రచురించబోతున్నాడు!

పేతురు మాటలు నీవనేకసార్లు వినియుండవచ్చు, కాని యిదే మొదటిసారి అన్నట్టు వాటిని విను. ''తొలి సువార్త ప్రసంగం''; అతని పరిపూర్ణ సామర్థ్యాన్ని

తెలుపుతుంది. యోచింపనలవికాని దోషారోపణకు నమ్మశక్యంకాని కనికరం జవాబిస్తున్న వర్తమానమిది.

తానును తనతోకూడా ఉన్నవారును మద్యముతో మత్తులైయున్నారన్న ఆరోపణను అతడు త్రోసివేసి, పేతురు తన ప్రసంగాన్ని ప్రారంభించబోతున్నాడు.

> అయితే పేతురు ఆ పదునొకరితో[2] కూడా లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను - యూదయ మనుష్యులారా, యెరూషలేములో[3] కాపురమున్న సమస్త జనులారా, యిది మీకు తెలియుగాక, చెవియొగ్గి నా మాటలు వినుడి. మీరు ఊహించినట్టు వీరు మత్తులుకారు, ప్రొద్దుబొడిచి జామయిన కాలేదు (14-15వచ .).

"ప్రొద్దుబొడిచి జాము" అనేది రమారమి ఉదయం 9 గంటల వేళ.[4] పేతురు వాదానికి నేను ఎదిగిన స్థలంలో అర్థముండదు. రేయిగాని పగలుగాని ఏవేళనైనా ప్రజలు అక్కడ తాగే ఉంటారు! అయితే పేతురు వాదన ఆమోదయోగ్యమయ్యింది. నిష్ఠగల యూదులు ఉదయం 9 గంటలకు ముందు - సబ్బాతు దినాల్లోగాని, సెలవు దినాల్లోగాని తినరు, త్రాగరు.[5]

## యోవేలు ప్రవచనం (2:16-21)

ఆ సమూహంలోని జనులు చూస్తున్నది, వింటున్నది త్రాగిన మత్తువలనైనది గాక, దేవుని ఆత్మ కుమ్మరింపబడటం వల్లనే జరిగినదని పేతురు వివరించాడు. "యోవేలు ప్రవక్తద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా- అంత్య దినములయందు నా ఆత్మను కుమ్మరింతునని" దేవుడు తెలిపారు (16-17 వచ.). పేతురు కొటేషన్ యోవేలు 2:28-32 నుండి వచ్చింది.[6] "అంత్య దినము" లను గూర్చి పేతురు తొలిగా మాట్లాడాడు.[7] యూదుని మనస్సుకు "అంత్యదినములు" అంటే మెస్సీయా ఏలుబడిని సూచిస్తుంది.[8] "శతాబ్దాల తరబడి మీరు కనిపెట్టు కొంటున్న గడియ యిదిగో వచ్చింది! చివరి దినాలు వచ్చాయి!" తరువాత కాలంలో హెబ్రీ రచయిత యిలా అంటాడు: "దేవుడు, ... ఈ దినముల అంతమందు తన కుమారునిద్వారా మనతో మాట్లాడెను" (హెబ్రీ 1:1-2).[9] "అంత్యదినా" లంటే ముందున్నాయని కొందరు తలంచుతారు.[10] అయితే మనం నేడు ఆ "కడవరి దినాల్లో" జీవిస్తున్నాం.[11] క్రీస్తు ప్రభువు ప్రత్యక్షమై మానవాళికి తీర్పు తీర్చకముందు క్రైస్తవ యుగమే కడవరి కాలం!

యోవేలు ప్రవచనం ప్రకారం, అంత్య దినాల్లో ఏమి జరుగుతుంది?

> అంత్య దినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను.[12] మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును మీ వృద్ధులు కలలు కందురు.[13] ఆ దినములలో నా దాసులమీదను[14] నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు (17-18 వచ.).

మలాకి వ్రాయడం ముగించి తన కలం క్రింద పెట్టినప్పటినుండి, ప్రవచనవరం భూమి మీదనుండి అదృశ్యమై, ''అంత్యదినముల'' వరకు కన్పించకుండ, తిరిగి మెస్సీయా రాకతో వస్తుందని యూదులకు అర్థమయ్యింది. బాప్తిస్మమిచ్చు యోహానుయొక్క ప్రసంగంతో ప్రవచనం ఉజ్జీవింపజేయబడినట్టు వారు చూచి అత్యానంద భరితులయ్యారు. పరిమితి చేయబడిన పంథాలో, ప్రభువైన యేసు యోహానుల పరిచర్య కొద్ది మందికి మాత్రమే పరిమితిగా నున్నది. కాని వారు చూస్తున్న దానిద్వారా ఆ పరిచర్య అనేకులకు విస్తరించినదని పేతురు వారికి తెలియజేశాడు. గాలివంటి శబ్దం; అగ్నివంటి రూపం, మాట్లాడే భాషలు అన్నీచేరి ఆత్మయొక్క కుమ్మరింపును చాటుతున్నాయి! రానున్న దినాల్లో[15] ఈ అద్భుతమైన వరాలు గతంలోవలె ఎన్నిక చేయబడిన కొద్దిమందికే గాక, ''మనుష్యులందరికి'' - లింగ,[16] వయస్సు,[17] సామాజిక అంతస్థు[18] అనే భేదమేమీలేకుండ అనుగ్రహింపబడతాయని యోవేలు ప్రవచించాడు. ''మనుష్యులందరు'' అనే పదం భూమిమీదనున్న నరులంద రిని సూచించడంలేదని గ్రహించాలి.[19] ''మనుష్యులందరు'' -నరులలో దానికి సంబంధించిన వారందరికని అది సూచిస్తుంది.

17-18 వచనాలలో ''ప్రవచనం'' అనే మాటక్రింద గీతపెట్టు. ప్రవచనమంటే, దేవునికొరకు మాట్లాడటం.[20] అపొస్తలుల మాటలో, అద్భుతరీతిగా అనేక భాషల్లో మాట్లాడారనే దానికంటే, వారు దేవుని కొరకు మాట్లాడారనేదే అతి ప్రాముఖ్యమైన విషయమైయుంది! తానును, తక్కిన అపొస్తలులును దేవుని పరిశుద్ధాత్మ ప్రేరేపణవలన మాట్లాడుతున్నట్టు పేతురు గట్టిగా స్థాపించాడు!

క్రీస్తు పునరుత్థానంమీద తన గొప్ప ప్రసంగాన్ని ప్రారంభించడానికి పేతురు సిద్ధంగా ఉన్నాడు. నేను నేరుగా 22వ వచనానికి వెళ్లదామను కొంటున్నానుగాని, 19 నుండి 21 వచనాల మధ్య సమాచారానికి అర్థమేమి? అని అడుగుతున్నట్టున్న శబ్దాలను నేను వింటున్నాను.

> పైన ఆకాశమందు మహాత్కార్యములను క్రింద భూమిమీద సూచక క్రియలను రక్తమును అగ్నిని పొగ ఆవిరిని కలుగజేసెదను. ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము రాకమునుపు సూర్యుడు చీకటిగాను చంద్రుడు రక్తముగాను మారుదురు. అప్పుడు ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వారందరును రక్షణ పొందుదురు.

యోవేలు ప్రవచనపు మాటలనన్నిటిని యోవేలు కోట్‌చేశాడు గాని, వాటి భావాన్ని వివరించడానికి పేతురు శ్రద్ధచూపలేదు. పేతురుయొక్క వర్తమానాన్ని గ్రహించడానికి ఈ మాటల అర్థం అంత ప్రాముఖ్యమయిందికాదు. 19-21లో ఉన్న ప్రవచనపు భాష[21] ఎలాగుంటుందో ఊరకే ఆలోచన చేద్దాం. ఈలాటి భాషను అక్షరార్థంగా తీసికోపనిలేదు. అది గురుతులద్వారా సంగతులను బోధిస్తుంటుంది. ఆయా సందర్భాలను గూర్చి మాట్లాడినప్పుడు సూర్య, చంద్రులు పాత నిబంధనలో,

దేవుడు దీవించడాన్నో లేక శపించడాన్నో ప్రత్యేకంగా సూచిస్తాయి[22] (యెషయా 13:6, 10-11; యెహెజ్కేలు. 32:2, 7-8; ఆమోసు. 5:18, 20). యుగాంతాన్ని సూచించడానికికూడా ఇలాటి పదాలు ప్రయోగించబడ్డాయి[23] (ఆ సందర్భంలో మాత్రం, దీవించడానికో, శపించడానికో దేవుడు ప్రత్యేకంగా పని చేస్తారు!). అయితే ఎక్కువ సందర్భాల్లో దేవుని సంకల్పం ఉన్నత స్థాయిని చేరుకున్న సంగతిని సూచిస్తాయి. తరచుగా వాతావరణపు క్షణాలను (దేవుని ఏర్పాటు ఉద్దేశాలలో) సూచిస్తాయి.

ఈ ఆలోచనలను మనస్సులో ఉంచుకొని, (19-21 మధ్యనున్న) యోవేలు మాటలను గమనించు. ''అవి ఏ సంభూన్ని సూచిస్తున్నాయో''; ఆశ్చర్యంగా వుంది కదూ![24] ఎక్కువమంది యిది ''యుగాంతాన్ని'' సూచిస్తుందంటారు; అంటే క్రీస్తు వచ్చినప్పుడు ఇక లోకం ఏమీ ఉండదు.[25] ఇది నిజమైయుండవచ్చుగాని, యిలాటి వివరణతో నాకొక సమస్య ఉంది. 21వ వచనం 19-20 వచనాలను వెంబడిస్తుంది: ''అప్పుడు ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయువారందరును రక్షణపొందుదురు'' క్రీస్తు వచ్చినప్పుడు ఆయన నామమునుబట్టి ప్రార్థించి, రక్షింపబడడానికి సమయం ఉండదు. గనుక నా ఉద్దేశమేమంటే, 19-20 వచనాలు పెంతెకొస్తు దినానికి సూచిస్తున్నాయి. అలాటి అతి ప్రత్యేకమైన సందర్భంలో సంఘం స్థాపింపబడేలా తొలి సువార్త ప్రసంగం[26] చేయబోయేటప్పుడు, ''భూమ్యాకాశములే'' కదిలింపబడినట్టు సూచింపబడింది. (ప్రసంగం ముగించిన తరువాత రక్షింపబడడానికిగాను ప్రభువు నామమున ప్రార్థించడం ఎలాగో పేతురు వివరించాడు).[27]

## యేసు అనే వ్యక్తి (2:22-24)

వారు తెలిసికోగోరిన దానిని పేతురు తన శ్రోతలకు వివరించిన తరువాత (వారు వింటూ, చూస్తున్న దానినిగూర్చి), వారు తెలిసికోవలసిన విషయాన్ని అతడు వారికి తెలియజేశాడు. అతడు యేసునుగూర్చి మాట్లాడేటప్పుడు తన ముఖాన్ని గంభీరంగా పెట్టియుంటాడని నేను ఊహిస్తున్నాను. అతడు యిలా అన్నాడు, ''ఇశ్రాయేలీయులారా ఈ మాటలు వినుడి'': దేవుడు నజరేయుడగు[28] యేసుచేత అద్భుతములను మహత్కార్యములను[29] సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందిన వానిగా (తృప్తిపడినవానిగా, **KJV**; నమ్ముటకు వీలగునట్టు' **NIV**) ''మీకు కనబరచెను; ఇది మీరే యెరుగుదురు'' (22 వ.). ప్రభువైన యేసు చేసిన కార్యాలు ఒక మూలన జరిగినవికావు (26:26); ఆయన మహత్కార్యాలు జరిగించిన సంగతి అందరికి ఎరుకైనదే (యోహాను 9:16; 12:37).[30] ప్రభువు భూమిమీద ఉన్నప్పుడు, నికొదేము ఆయనతో ఏమన్నాడో, ఆ సంగతినే పేతురు తన శ్రోతలతో చెప్పుతున్నాడు. దేవుడు తనకు తోడుగా ఉంటేనే తప్ప

యేసు చేసిన సూచక క్రియలను ఎవడును చేయలేడు (యోహాను 3:2)!

"మీ మధ్యను" అన్నప్పుడు పాలస్తీనాలో నివసించేవారిని పేతురు ఉద్దేశించి యుండవచ్చు. అయితే "మీరే ఎరుగుదురని" అతడన్నప్పుడు అతడు తన చేతులను వెడల్పుగా చాచియుండవచ్చు. గత 50 రోజులుగా, యెరూషలేములో ఎక్కువగా సంభాషించుకొనే అంశం నజరేయుడగు యేసు - ఆయన జీవితం, ఆయన సిలువ (లూకా 24:18). తన శరీరముంచిన ఖాళీసమాధి.[31] అదేమయ్యిందో అనే వదంతి (మత్తయి 28:11-15) అయ్యుంటాయి. పాలస్తీనా వాసికాకపోయినా, అప్పుడు పాలస్తీనాలో ఉన్న ప్రతివానికి యేసు[32] అనే వ్యక్తి, ఆయన జరిగించిన అద్భుతాలతో పరిచయమే అయ్యుంటారు.

వారికి తెలియని ఒక విశేషాన్ని పేతురు యిప్పుడు తెలియ జేస్తున్నాడు: "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు. దుష్టులచేత[33] సిలువ వేయించి[34] చంపితిరి" (23 వ.). పేతురు మాటల్లోని చివరి భాగాన్ని వారు ఎరుగుదురు (జనాంగంగా, వారు యేసును నిరాకరించి, ఆయన మరణాన్ని కోరారు), అయితే అతడు ముందుగా అన్న మాటలు వారిని ఉలికిపడేలా చేసిన ప్రత్యక్షతయై యుంది. యేసుయొక్క మరణం - "దేవుడు నిశ్చయించిన సంకల్పం, ఆయన భవిష్యత్ జ్ఞానాన్నిబట్టి జరిగింది."[35]

యేసును తమ మెస్సీయాగా యూదులు అంగీకరించకపోవడానికి నిలిచిన గొప్ప ఆటంకం ఆయన సిలువలో మరణించడమే.[36] "మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడ"ని మోషే అన్నాడు (గలతీ 3:13; ద్వితీయో 21:23 చూడు). యూదుల మనస్సులో మెస్సీయా మహిమతోను శక్తితోను వస్తాడని ఉంది. ఆయన దరిద్రుడుగావచ్చి, సేవకుడుగా జీవించి, నేరస్తుడుగా చనిపోతాడని వారు తలంచలేదు. అందువలన సిలువ యూదునికి ఆటంకంగా ఉందని పౌలు తెలిపింది వింతగాలేదు (1 కొరింథీ 1:23).

తాను మెస్సీయానని చెప్పుకొన్న యేసు మాటలను ఆయన సిలువ మరణం నిరర్థకం చేయలేకపోయింది - కారణమేమంటే మొదటినుండి దేవుని సంకల్పంలో అది భాగంగా ఉంది. శ్రమపడు సేవకునిగూర్చి కొన్ని ప్రవచనాలను పాతనిబంధనలో నుండి చూపించియుండవచ్చు - యెషయా 53, కీర్తనలు 22 లాంటివి.[37]

వారిని ఆశ్చర్యచకితులనుగా చేయడాన్ని పేతురు యింకా నిలుపలేదు. యేసునుగూర్చిన తరువాత వాస్తవం అన్నిటికంటే ఎక్కువగా ఉలికిపడేలా చేస్తుంది. "మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను" (24 వ.). పస్కా, పెంతెకొస్తుల మధ్య కాలంలో వింతను చూడగోరిన యూదులు ఖాళీ సమాధిని తొంగిచూచి యుండ

వచ్చు. "ఆ దేహం ఏమయ్యింది?" అని అనేకులు అడుగుతూ ఉండి యుండవచ్చు.[38] ఆయా రకాలైన పుకారులు జనులలో తిరుగుతూ ఉండవచ్చు; కాని అడిగిన అడగని ప్రశ్నలన్నిటికి సమాధానంగా పేతురు యిలా అన్నాడు: యేసు లేచారు. యేసుకు మరణశిక్ష విధింపబడిందిగాని, దేవుడు ఆ తీర్పును వెనుకకు మరల్చారు! దేవుడు ఆయనను మృతులలోనుండి లేపారు!

దేవుడు "మరణవేదనలు" తొలగించి - అన్నది కొన్ని తర్జుమాల్లో సరిగాలేదు.[39] "వేదనలు" అనే పదాన్ని గ్రీకులు "ప్రసవవేదనలకు" ఉపయోగించేవారు. శిశువుకు గర్భం ఆవరించియున్నట్టు, యేసు దేహానికి సమాధి యున్నదని పేతురు మాటలు సూచిస్తున్నాయి. బిడ్డ జన్మించే సమయం ఆసన్నమైనప్పుడు తల్లి[40] దానికి సిద్ధపడినా లేకపోయినా, బిడ్డకు జన్మ జరుగుతుంది. అలాగే, యేసు సమాధిలోనుండి బయటికివచ్చే సమయం వచ్చినప్పుడు, "మరణము ఆయనను బంధించి "యుంచడం" అసాధ్యం!

"దేవుడు ఆయనను లేపెను" - అనే మాటలు ఎంతటి ఉత్సాహాన్ని కలిగి స్తున్నాయి! ఈ మాటలు క్రైస్తవ్యానికి "గుండె కొట్టుకుంటున్న" లాటివి. పునరుత్థానం వందకంటే ఎక్కువసార్లు క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడింది. దీనికంతటికిపైగా, అపొస్తలులు ఆయన పునరుత్థానానికి సాక్షులైయున్నారు (1:22). ఆయన "దేవుని కుమారుడుగా ప్రభావంతో నిరూపించబడినట్టు" వారు ధైర్యంగా ప్రకటించారు (రోమా 1:4). ఆయన పునరుత్థానం - వారి స్వరాలకు బలం, వారి గుండెలకు ధైర్యం, వారి కాళ్లకు రెక్కలనిచ్చింది. అపొస్తలులు నమ్మింది - చచ్చిన రక్షకుని కాదు; వారికి సహాయపడి వారిని బలపరచిన - సజీవుడగు విమోచకునే (మత్తయి 28:20). అనుదినం పునరుత్థానుడైన తమ ప్రభువుకొరకు తమ జీవితాలను ఆపదల్లో పెట్టు కొంటున్నారు![41]

## దావీదు ప్రవచనాలు (2:25-31)

"దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను" అని పేతురు అన్నప్పుడు, తన శ్రోతలు "అది నిజమైయుంటుందా?" అని ఆశ్చర్యపోయి ఉండవచ్చు. ప్రతిదీ ఈ ప్రశ్నమీదే వ్రేలాడుతుంది (లేక ఆధారపడియుంది). పునరుత్థానాన్ని నిరూపించ డానికి, అది ముందుగా ప్రవచింపబడిందని పేతురు చూపుతున్నాడు.[42] ప్రత్యేకించి, అతడు కీర్తనలు 16నుండి[43] కోట్‌చేశాడు: "ఆయనను గూర్చి దావీదు ఇట్లనెను - నేనెల్లప్పుడు నాయెదుట ప్రభువును చూచుచుంటిని. ఆయన నా కుడిపార్శ్వమున నున్నాడు గనుక నేను కదల్చబడను" (25 వ.). దావీదును గూర్చి ప్రస్తావించగానే, యూదులు బహు శ్రద్ధతో ఆలకించియుంటారు. "ఇశ్రాయేలీయుల స్తోత్రగీతములను మధురగానము చేసినవాడు" (2 సమూ. 23:1), వారి

అభిమానాన్ని చూరగొని యున్నాడు. మెస్సీయా దావీదు సంతానమైయుంటాడని, ఆయన దావీదు సింహాస నానికి సరియైన వారసుడైయుంటాడని వారు నమ్మారు.

పేతురు తన రుజువును క్రీర్తనలు 16లో దావీదు మాటలనుండి కొనసాగిస్తున్నాడు:

> కావున నా హృదయము ఉల్లసించెను; నా నాలుక ఆనందించెను మరియు నా శరీరము కూడా నిరీక్షణకలిగి నిలకడగా ఉండును. నీవు నా ఆత్మను[44] పాతాళములో[45] విడిచి పెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్లుపట్టనీయవు నాకు జీవమార్గములు తెలిపితివి. నీ దర్శన మను గ్రహించి నన్ను ఉల్లాసముతో నింపెదవు (26-28 వచ.).

ఇందులో ప్రాముఖ్యమైన మాటలు: "నీవు నా ఆత్మను పాతాళములో విడిచి పెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్లుపట్టనీయవు" - అనేవి. కీర్తనలో దావీదు ప్రథమ పురుషలో మాట్లాడాడు. గనుక అతడు దానిని తననుగూర్చి చెప్పుకున్నట్టుంది. అయినా, దావీదుకును, దావీదుకు వారసుడైయున్న మెస్సీయాకును దగ్గర బంధం ఉన్నట్టు యూదులకు తెలుసు. దావీదు మెస్సీయానుగూర్చి మాట్లాడినప్పుడు తరచుగా ప్రథమ పురుషలోనే మాట్లాడాడు. అయితే ప్రశ్నేమంటే - కీర్తనలు 16లో, దావీదు తన్నుగూర్చి మాట్లాడుకున్నాడా? లేక మెస్సీయానుగూర్చే మాట్లాడాడా?

ప్రత్యేకంగా తాను బత్షెబతో పాపంచేసిన తరువాత, "నీ పరిశుద్ధుని" అనే మాటలు దావీదు తన్నుగూర్చి ఉపయోగించుకొనడం కష్టం. అయితే పేతురు మరో పక్కీని ఉపయోగించాడు! "సహోదరులారా, మూలపురుషుడగు[46] దావీదునుగూర్చి మీతో నేను ధారాళముగ మాటలాడవచ్చును. అతడు చనిపోయి సమాధి చేయబడెను; అతని సమాధి నేటివరకు మన మధ్య నున్నది" (29 వ.). దావీదుయొక్క సమాధి యెరూషలేములో అందరికి ఎరుకైనదే. పట్టణంలో ఉండే సమాధి అది ఒక్కటే[47] ఎక్కువమంది అనుదినం దాన్ని దాటివస్తారు. దావీదు మృతులలోనుండి లేపబడ లేదనేది విదితమే. గనుక అతడు కీర్తనలు 16లో, తన్నుగూర్చి చెప్పుకొని యుండడు. అది అతనిగూర్చి కానట్టయితే, తప్పక అది మెస్సీయాను గూర్చినదైయుండి తీరాలి. గనుక పేతురు యిలా అంటున్నాడు:

> అతడు ప్రవక్తయై[48] యుండెను గనుక - అతని గర్భఫలములోనుండి అతని సింహాసనముమీద ఒకని కూర్చుండ బెట్టుదును - అని దేవుడు తనతో ప్రమాణ పూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి[49] క్రీస్తు[50] పాతాళములో విడువ బడలేదనియు, ఆయన శరీరము కుళ్ళిపోలేదనియు దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను (30-31 వచ.).[51]

క్రీస్తు సమాధిలో నిలిచియుండడన్నట్టు దావీదు ప్రవచించాడని పేతురు స్థిరపరచాడు. ఈ సత్యాన్నిబట్టి ఆయన మృతులలోనుండి "లేచుట అగత్యమ" య్యింది!

దావీదుయొక్క ప్రవచనం యేసుకు చెందినట్లు వివరించడానికి పేతురు సిద్ధపడ్డాడు. దీన్ని ఎదురుచూచి, 27, 31వచనాలు మూడు రోజులు సమాధిలోనున్న[52] క్రీస్తు దేహాన్ని గూర్చి ఏమి చెప్పినవో ఆలోచించు. "నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు;"[53] "నీ పరిశుద్ధుని కుళ్లుపట్ట నీయవు." యేసు సిలువమీద ఉన్నప్పుడు, మారుమనస్సు పొందిన దొంగతో, "నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువు" అని అన్నారు (లూకా 23:43). పరదైసు పరలోకం కాదు. ఆయన పునరుత్థానమైన తరువాత, "నేను యింకను తండ్రియొద్దకు వెళ్లలేదు" - అని యేసు అన్నారు (యోహాను 20:17). అపొ. 2:27, 31వచనాలు యేసును, మారుమనస్సు పొందిన దొంగయు ఎక్కడికి వెళ్లారో సూచిస్తున్నాయి: "యేసు దేహం సమాధిలో ఉంచబడింది," అయితే ఆయన ఆత్మ *Hades*కు వెళ్లింది. "Hades" అంటే అక్షరార్థంగా "కన్పించని"; అది అదృశ్యలోకాన్ని సూచిస్తుంది; తీర్పుకొరకు దేహాలు రాల్చివేయబడిన ఆత్మలు వేచియుండేచోటు, గనుక "పరదైసు" అనేది, పాతాళంలో ఒక భాగమై, నీతిమంతులు తీర్పుకొరకు వేచియుండు నెమ్మదికరమైన చోటైయుంది (చనిపోయిన తరువాత లాజరు వెళ్లినచోటు లూకా 16:22ను పోల్చిచూడు). వారు మరణించిన దినాన, యేసును, మారుమనస్సుపొందిన దొంగయు వెళ్లినచోటు యిదే.

మనం చనిపోయినప్పుడు, మన దేహాలు సమాధికిని; మన ఆత్మలు పాతాళానికిని వెళ్లతాయి. కడబూర మ్రోగేవరకు సమాధి, పాతాళం గట్టిగా మనలను తమ అదుపులో పెట్టుకొని ఉంటాయి (1 కొరింథీ. 15:52-57). అయితే, ఎవరిని గూర్చిన సత్యం ఏదైయున్నా,[54] క్రీస్తునుగూర్చిన సత్యం అది కాదని దావీదు దైవప్రేరేపణతో ప్రకటించాడు. సమాధి, పాతాళము ఆయన్ను బంధించలేక పోయాయ్!

యేసు మృతులలోనుండి లేపబడ్డారనే రుజువును పేతురుయొద్దనుండి మనం వినకముందు, దీన్ని ఆలోచించు: "క్రీస్తు" అనే మాటను మనం విన్నప్పుడెల్ల, మనం యేసునుగూర్చి ఆలోచిస్తుంటాం. పేతురుకంటె ముందుపోవద్దు. ఈ పాయింటు కొరకు, దేవుడు ఆయనను మృతులలోనుండి లేపినట్టు, తన శ్రోతలకు తెలుసు (22-24 వచ.), అంతేగాక, వారు కనిపెట్టిన క్రీస్తును మృతులలోనుండి లేపుతానని దేవుడు చేసిన వాగ్దానాన్ని రుజువుచేశాడు (31 వ.). వారు ఎరిగియున్న యేసే, వారు కనిపెట్టుకొనియున్న క్రీస్తని అతడు రుజువుచేయాలి. క్రీస్తు లేపబడతాడని దావీదు తెలిపిన రీతిగనే యేసు మృతులలోనుండి లేపబడ్డాడని అతడు రుజువు చేయ బోతున్నాడు.

## అపొస్తులుల పని లేక ఉద్యోగం (2:32)

పేతురు చూపించబోయే రుజువు - తనది, తనతోనున్న తక్కిన అపొస్తులుల

సాక్ష్యమే: "ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము" (32 వ.) అని ఆ పదనొకండుగురివైపు తన చేయి చూపుతూ చెప్పాడు. పాత నిబంధన ప్రకారం - "ఇద్దరు సాక్షుల మాటమీదనైనను ముగ్గురు సాక్షుల మాటమీదనైనను ప్రతి సంగతి స్థిరపరచబడును" (ద్వితీయో. 19:15). పేతురుయొక్క శ్రోతలు చూస్తుంది - ఇద్దరో, ముగ్గురో సాక్షులను కాదు. నేరం మోపబడని శీలం కలిగి, (లాభమని లోకం భావించే) ఏ లాభమూలేని క్రీస్తును ప్రకటించడంలో సమస్తాన్ని కోల్పోవలసిన పన్నిద్దరు సాక్షులు.[55]

తనకున్న సందేహ వాదాన్నిగూర్చి, యేసు నిజంగా లేపబడినట్టు తాను ఒప్పింపబడడం ఎంత కష్టమయిందో, వగైరాలను గూర్చి ఈ భావాన్ని పేతురు పెంచియుండవచ్చు. ఇతర అపొస్తలులుకూడా వారి స్వంత అనుభవాలను చెప్పడానికి పేతురుతో జతకూడి యుండవచ్చు. తోమా తన స్వానుభవంతో వారి ముఖాలను తేరిచూచియుంటాడని నేను ఊహిస్తున్నా - "మీరెలా అభిప్రాయ పడతారో" నాకూ తెలుసు. నేనుకూడా అదే స్థితిలో ఉన్నా! నేనుకూడా నమ్మడానికి యిష్టపడలేదు. అయితే అప్పుడు, నేనెవరిని గత మూడు సంవత్సరాల పైబడిన కాలం అనుసరించి తిరిగానో, ఆయన మేకుల గురుతులవద్ద ఎండిన రక్తంగల తన చేతిని; పైవస్త్రాన్ని పైకిలాగి, ఎముకలు కన్పించేలా చీల్చబడిన రంధ్రంగల తన ప్రక్కనూ చూపుతూ నా ముందర నిలిచారు! "నా దేవా, నా ప్రభువా!" అంటూ తన యెదుట కూలిపోయి ఏడ్వడమే తప్ప నేను చేయగలిగింది మరేమీలేకపోయింది (యోహాను 20:24-28).

## ఆత్మయొక్క ప్రసన్నత (2:33)

పేతురుయొక్క రెండవ రుజువు, ఆ జనసమూహం చూస్తున్న అద్భుతములే: "కాగా ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు" (33 వ.).

వారు గాలివంటి శబ్దాన్ని విన్నారు; అగ్నిజ్వాలలవంటి నాలుకలను చూచారు, అపొస్తలులు మాట్లాడుతున్న భాషలకు సాక్షులై నిలిచారు. ("మీరు చూచుచున్న వినుచున్న" అని పేతురు అంటున్నందున జ్వాలలు యింకా వారి తలల మీద మినుకు మినుకని అంటున్నాయేమో, వీచే గాలివంటి శబ్దం ఆ ఆవరణపు చివరి భాగాల్లో మెల్లగా వినిపిస్తుందేమో). దేవుని ఆత్మయొక్క ప్రసన్నత వారి మధ్య నిలిచినట్టును, యేసు మృతులలోనుండి లేపబడియున్నాడని పేతురు దేవుని పక్షంగా మాట్లాడినట్టును తేట తెల్లమయ్యింది.

## లేఖనపు రుజువు (2:34-36)

పేతురు ఒక క్రొత్త ఆలోచనను ప్రవేశపెట్టాడు: యేసు దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడటం. పునరుత్థానంయొక్క వాస్తవం స్థాపింపబడిన తరువాత, మరో ప్రశ్న ఏమైయుంటుందంటే, "యేసుమృతులలోనుండి లేపబడియున్నట్టయితే, ఆయన ఎక్కడున్నారు?" - అనేది. పేతురు సమాధానం అందుకేమంటే, యేసు పరలోకంలో ఉన్నారు; ఆయన దేవుని యొద్దకు ఆరోహణమయ్యారు.

ఇది యూదులకు బహు క్రొత్త (భావన) సంగతి గనుక, పేతురు దావీదుయొక్క మరో ప్రవచనాన్ని కోట్‌చేశాడు (కీర్తనలు 110:1). ఇదికూడా ముందుగానే ప్రవచింపబడిందని అతడు చూపాడు.[56] "దావీదు పరలోకమునకు ఎక్కిపోలేదు; అయితే అతడిట్లనెను - నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాదపీఠముగా ఉంచువరకు నీవు నా కుడిపార్శ్వమున కూర్చుండుమని **ప్రభువు** నా ప్రభువుతో చెప్పెను" (34-35 వచ.). ప్రభువు అని పెద్ద అక్షరాల్లో ఉన్నది - (దేవుని యొక్క పవిత్ర నామమైన) "యెహోవా"ను సూచిస్తుంది. ప్రభువు అని సాధారణమైన అక్షరాల్లో ఉన్నది - యేసును గూర్చి తెలుపుతుంది.[57] మరో విధంగా చెప్పాలంటే, ప్రభువు (దేవుడు) నా ప్రభువుతో, "నా కుడిపార్శ్యమున కూర్చుండుము" అని అన్నట్టు దావీదు చెప్పుతున్నాడు. (దేవుని కుడిపార్శ్వమున కూర్చుండటం అంటే - అధికారస్థానంలో కూర్చుండి, తనతోకూడా ఏలుబడి చేయుచుండడమని అర్థం (మత్తయి 28:18).

పేతురుయొక్క వాదం ముందటి వాదం లాంటిదే: దావీదు తన సొంత ఆరోహణాన్ని గూర్చి మాట్లాడుకోలేదు. అతని సమాధి యింకా యిక్కడే వుంది; గనుక ప్రభువు అని అతడు రెండవమారు పలికిన మాట మెస్సీయాకు చెందింద్దై యుండాలి. దావీదు - క్రీస్తుయొక్క ఆరోహణాన్ని గూర్చియు, ఆయన మహిమపరచ బడడాన్ని గూర్చియు మాట్లాడాడు.

క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నట్టు పేతురు పలికినప్పుడు, 30-31 వచనాల్లో పరిచయం చేయబడిన పాయింటుకు అతడు తిరిగివస్తున్నాడు. "(ఎందుకంటే దావీదు) అతడు ప్రవక్తయైయుండెను గనుక - అతని గర్భఫలములో నుండి అతని సింహాసనముమీద ఒకని కూర్చుండ బెట్టెదను అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి ... దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను." 30-31 వచనాల ప్రకారం- పునరుత్థానం దానికదే అంతం కాదు. అది మెస్సీయా దావీదు సింహాసనంమీద కూర్చుండ బెట్టబడతాడనే దానికి పల్లవి మాత్రమే!

ఈ భాగాన్ని 33-34 వచనాలతో కలుపు. 33వ వచనంలో, యేసు దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడిన కారణాన, ఆయన మెస్సీయాను గూర్చిన

ప్రవచనాన్ని నెరవేర్చారు. 34 వచనం - ఆయన దేవుని కుడిపార్శ్వన కూర్చున్నట్టు గుర్తిస్తుంది. దేవుని కుడిపార్శ్వము (దేవుని సింహాసనం)న కూర్చున్నాడన్నా, దావీదు సింహాసనంమీద కూర్చున్నాడన్నా ఒక్కటే అయినట్టు యిందునుబట్టి తేల్చబడు తుంది. యేసు సింహాసనాసీనుడైయుంది పరలోకంలో, భూమి మీదకాదని గుర్తించు. ప్రకటన 3:21లో, లవొదికయలోని సంఘంతో ప్రభువు యిలా అన్నారు: "నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతోకూడా నా సింహాసనమునందు కూర్చుండ నిచ్చెదను." ప్రభువైన యేసుయొక్క సింహాసనము - దావీదు సింహాసనమని, దేవుని సింహాసనమని ఎందుకు పిలువబడింది? అది దావీదు సింహాసనమని ఎందుకు పిలువ బడిందంటే - దావీదు వంశంనుండి వచ్చిన యేసు హక్కుగల రాజైయున్నాడు - అనడానికి. నిజానికి, అది దేవుని సింహాసనం - ఎందుకంటే - సమస్త ఆధిపత్యానికి దేవుడు మూలమై యున్నాడు.[58]

గనుక, క్రీస్తు నేడు పాలించుచున్నారు.[59] 35వ వచనం ప్రకారం, "తన శత్రువులను" తనకు పాదపీఠంగా (తండ్రియైన దేవుడు)చేయువరకు క్రీస్తు రాజ్యపాలన చేస్తునే ఉండాలి. 1 కొరింథీ. 15:25-26 "- కడపట నశింపజేయబడు శత్రువు మరణం" అని చెప్పుతుంది.

33 నుండి 35 వచనాల వరకున్న సమాచారాన్ని క్లుప్తీకరించుదాం: పునరుత్థానుడైన యేసు పరలోకానికి ఆరోహణుడయ్యారని, అక్కడ ఆయన రాజుగా అభిషేకింప బడ్డారని పేతురు ప్రకటించాడు! తనకు అక్కడ పట్టాభిషేకం జరుగుతున్న దానిని ప్రచురించడానికి పరిశుద్ధాత్మను పంపారని అతడు చాటాడు!

పేతురు ముగించడానికి సిద్ధంగా ఉన్నాడు. క్రీస్తునుగూర్చి పాత నిబంధన ఏమి చెప్పిందో అతడు గుర్తించాడు. యేసు ప్రతి ప్రవచనాన్ని నెరవేర్చారని రుజువుచేశాడు. ఈ రెండు భావాలను ఏకం చేయడానికి అతడు సిద్ధపడ్డాడు. కొంచెంసేపు నిలిపి, ఉరుమువంటి గొప్ప శబ్దంతో తిరిగి అతడు మాట్లాడబోతున్నాడని నేను ఊహిస్తు న్నాను: "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తు[60] గాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (36 వ.)!

యూదులు యేసును గుర్తించిన విధానానికిని, దేవుడు ఆయనను గుర్తించిన విధానానికిని మధ్యగల తారతమ్యం సూచింపబడింది: యూదులు యేసును సిలువ వేయించి చంపారు కాని దేవుడు ఆయనను మృతులలోనుండి లేపి, ప్రభువుగాను క్రీస్తుగాను ప్రతిష్ఠించారు! యేసే "క్రీస్తు" లేక మెస్సీయా అయ్యున్నారనీ - శతాబ్దాల తరబడి వారు ఎదురుచూస్తున్న వాడాయనయేనని మానవాళికి దేవుడు ఎరుకచేశారు. పునరుత్థానంవలన యేసే ప్రభువైయుండి - వారి నిత్య గమ్యానికి ఆయన యజ

మానుడని, ఆయనకు మాత్రమే వారు లోబడియుండాలని దేవుడు ప్రకటించారు.
ఎంతటి అద్భుతమైన ప్రసంగం; ఎంతటి ఆకర్షణీయమైన ముగింపు!

## ముగింపు

అపో. 2 కొంత భాగం వదలలేక వదలిపెడుతున్నాం. "ప్రారంభములు" అనే అంశం ఈ అధ్యాయం గుండా కొనసాగింది. 37నుండి 41వరకు సువార్తకు విధేయతా ప్రారంభం ఉంటుంది. శ్రోతలు - "మేమేమి చేతుమని" బిగ్గరగా అడిగారు (37 వ.). "- మీరు మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" అని పేతురు చెప్పాడు (38 వ.). "అతని వాక్యమును అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి" (41 వ.). 42 నుండి 47 వరకు సంఘ జీవితపు ప్రారంభాన్ని తెలియజేస్తుంది. బాప్తిస్మం పొందినవారు క్రీస్తునందున్న నూతన జీవితం ఎలాటిదో నేర్చుకొంటున్నారు. ఆసక్తి, ఉత్సాహం అధ్యాయం ముగిసేవరకు కొనసాగింది.

ఈ అధ్యాయంలో అతి ప్రాముఖ్యమైన సంగతి - యేసుక్రీస్తును ప్రసంగించడమే. ఆ ప్రసంగం-బంతిని విసిరివేసినట్టుందని ఒకరన్నారు. ప్రసంగీకులు ప్రత్యేకమైన పాయింటును చెప్పినప్పుడెల్లా, అతడు తన శ్రోతలవైపుకు బంతిని విసరినట్టే ఉంటుంది. వారేమి చేస్తారో చూస్తూ ఉంటాడు, కొన్నిసార్లు వారివైపు అది త్రోయబడి అది వారి తలలమీద "విజ్" అనే శబ్దం చేస్తుందనే గ్రహింపులేకుండనే ఉండటం జరుగుతుంది. కొందరు దాన్ని పట్టుకుంటారు, ఉంచుకుంటారు, కాని దానితో మరేమీ చేయరు. కొందరు పట్టుకుంటారు తిరిగి ప్రసంగీకునివైపు విసురుతారు. ప్రసంగించడం అంటే అలాటిది.

తెలివితేటల ప్రదర్శనంకొరకు మనం యేసును గూర్చి చదవడంలేదు. నేను బంతిని మీవైపు విసురుతున్నాను - భావాలు, సుత్రాలు నీవు ప్రయోగించవలసి యుంటుంది. వాటితో నీవేమి చేస్తున్నావ్? నీ తలచుట్టు ఎగురుతుండేలా వదలి వేశావా? నీవు వాటిని "పట్టుకొని" (గ్రహించి), వాటితో ఏమిచేయకుండా ఉండావా? లేక తిరిగి వాటిని విసరడానికి సిద్ధంగా ఉన్నావా? - సువార్త పూర్తిగా ప్రకటింపబడినప్పుడు ఆ మూడు వేలమందివలె? (సిద్ధంగా ఉన్నావా?).

అపో. 2:41, "అతని వాక్యమును (సంతోషముతో) అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమున యించుమించు మూడు వేలమంది చేర్చబడిరి". నీవు యేసును గూర్చిన సందేశాన్ని సంతోషముతో అంగీకరించి నట్టయితే, ఆయన నామములోనికి బాప్తిస్మం పొందడానికి వెనుకాడవు. ఆ మూడు వేలమంది ఆ దినమందే బాప్తిస్మం పొందారు. నీవు బాప్తిస్మం పొందనవసరముంటే, అది ఈ దినమునే జరిగించు!

## ప్రసంగ సూచనలు

1. కార్యగ్రంథంలో, మారిన మాదురులమీద వరుసనే ప్రసంగాలు చేయవచ్చు. అపొ. 2లో యూదుల మార్పు అనే ప్రసంగపు Outline "A Survey of the New Testament," *Truth for Today* (July, 1993), 12లో ఉంది. ఆ పాఠాన్ని నేను flannel board ను ఉపయోగించి బోధించాను. ఎడమచేతి మూల పైభాగంలో, ప్రాముఖ్యమైన మాటలతో దృశ్యాన్ని పెట్ట ప్రయత్నించాను. బోర్డు మధ్యలో పేతురు జనసమూహాలతో మాట్లాడుతున్నట్టు పెట్టాను. పేతురు ప్రసంగించిన ప్రసంగపు అవుట్‌లైన్ కుడి పైభాగాన పెట్టాను. ఇలాటిది చాక్ బోర్డు మీదగాని, చార్టులోగాని పెట్టవచ్చు.

2. మూడు నెలల క్లాసులుగాని, ప్రసంగాలుగాని - మార్పుల ఉదాహరణలమీద కార్యగ్రంథంమీద చేయదలచుకొంటే- సలహా యివ్వబడిన కార్యక్రమం ఈక్రింద చూపబడింది.

1. మత్తయి 28:18-20; మార్కు 16:15-16; లూకా 24:45-49 అనే Great Commission, మార్పు పొందిన ఉదాహరణలకు పూర్వచరిత్రగా ఉంటుంది.
2. పెంతెకొస్తు దినాన యూదుల మార్పు (అపొ. 2).
3. సమరయుల మార్పు (అపొ. 8).
4. గారడి సీమోను మార్పు ''మంత్రగాని మార్పు'' (అపొ. 8).
5. ఐతియోపీయుడైన నపుంసకుని మార్పు (అపొ. 8).
6. సౌలు మార్పు (అపొ. 9; 22; 26).
7. కొర్నేలి మార్పు (అపొ. 10; 11).
8. లూదియా మార్పు (అపొ. 16).
9. చెరసాల నాయకుని మార్పు (అపొ.16).
10. కొరింథీయుల మార్పు (అపొ. 18).
11. అపొల్లో ప్రసంగీకుని మార్పు (అపొ. 18).
12. ఫేలిక్స్ మార్పు చెందక పోవడం (అపొ. 24).
13. అగ్రిప్ప మార్పు చెందక పోవడం (అపొ. 25-26).

మనం కార్యగ్రంథం గుండా వెళ్లేటప్పుడు, సంక్షేప వివరణలు, visual aids యోచనలు యిస్తూ ఉంటాను. పాఠంయొక్క సూచనల్లో బలపరచే సమాచారం ఉంటుంది.

3. కార్యగ్రంథం 2లోని సమాచారాన్ని మరో పంథాలో చూడాలనుకుంటే, కొన్ని సంవత్సరాల క్రిందట ఈ అధ్యాయంమీదనే ''సంఘం స్థాపింపబడిన దినం'' అనే పేరుతో ఒక ప్రసంగాన్ని వ్రాశాను. అపొ. 2లోని విషయాలను యోవేలనే 12ఏండ్ల యువకుని దృష్టిలో చర్చించాను. ఈ ప్రసంగం మీకు Haun Publishing Co., Box 3426, Pasadena, TX 77501లో దొరుకుతుంది.

4. ''మార్పులు'' అనే అంశాన్ని సమీపించడానికి మరో పంథా ఏమంటే - ''97,000 మంది ఎందుకు రక్షింపబడలేదు? అని అపొ. 2ను ప్రసంగించవచ్చు. యూదులయొక్క మూడు ప్రధాన పండుగ దినాల్లో, యెరూషలేము నివాసులయొక్క సంఖ్య వేన వేలుగా పెరిగిపోతుంది, (10 లక్షల వరకు వస్తారని కొందరు అంచనా వేశారు) క్షేమకరమైన పక్షంలో ఉండాలంటే-అది ఒక లక్ష అని అందాం. 3000 మంది మాత్రమే రక్షింపబడ్డారు. దీని అర్థం, మిగిలిన 97,000 మంది-రక్షింప బడలేదనేగదా? వారెందుకు రక్షింపబడలేదు? పేతురు ప్రసంగంతో ఆ 97, 000 మంది కదిలింపబడలేదు. యేసే క్రీస్తని వారు నమ్మలేదు. ఏమిచేయాలో తెలిసి కోవాలని వారికి శ్రద్ధలేదు. పేతురుచేసిన ప్రసంగాన్ని, వారు సంతోషంతో అంగీక రించలేదు. వారు మారుమనస్సు పొందలేదు. మూర్ఖులగు ఈ తరం వారికి వేరై యుండడం వారికి యిష్టంలేదు. అందువలన వారు బాప్తిస్మం పొందలేదు. అందువలన వారు రక్షింపబడలేదు. అందువలన దేవుడు వారిని సంఘంతో చేర్చలేదు. ఇలాటి వర్తమానంలో, ఈ దినాల్లో జనులు సువార్తకు ఎందుకు విధేయత చూపడంలేదో - ఆ కారణాలను Outline చేయాలి.

## దక్ష్య సాధనాకకూచనకు


1. నీవు అపొస్తలుల కార్యగ్రంథాన్ని చదివేటప్పుడు, మార్పు పొందినవారి ఉదాహరణలను నొక్కి చెప్పవలసి వస్తుంది. వాటిలో ఒక విధమేమంటే, ప్రాముఖ్యమైన ఉదాహరణలను చార్టు రూపంగా ప్రదర్శించడం.

నేను కార్య గ్రంథాన్ని బోధించేటప్పుడు - ఏమీ వ్రాయని ఖాళీ చార్టును విద్యార్థులకుయిచ్చి, మా పఠనం కొనసాగేకొలది వారినే ఆ చార్టు పూర్తిచేయుమని చెప్పుతాను. చార్టు పూర్తిచేయడానికి మేము సమయం తీసికొంటాం.

చార్టు పూర్తి అయిన తరువాత దానివైపు జాగ్రత్తగా కొన్ని నిమిషాలు చూస్తాం. రెండు విషయాలు మాత్రం గుర్తింపవచ్చు: (1) ప్రతి సందర్భంలో బాప్తిస్మంనుగూర్చి చెప్పబడింది. (2) రక్షణ అనేది బాప్తిస్మానికిముందు బహుమానంగా యివ్వబడినట్లు ఎక్కడా కన్పించదు.

2. క్లాసు యొక్క వాతావరణంలోనైతే, పేతురు ప్రసంగాన్ని ప్రజలు అంగీకరించారా, నిరాకరించారా అనడానికి, నేను నిజంగా బంతినే ఉపయోగిస్తాను. ఈ దినాల్లో ప్రజలు సువార్తను ఎంత వ్యత్యాసంగా అంగీకరిస్తున్నారో ఉదాహరించడానికి గాను, నేను బంతిని విసురుతాను (మెత్తని దూదివంటి బంతి సరిపోతుంది).

3. అపొ. 2లోని పేతురు ప్రసంగాన్ని చదివేటప్పుడు, పేతురుయొక్క శ్రోతలకు "యేసు", "క్రీస్తు" మాటలకు వేరైన భావముందని నొక్కి చెప్పాలి. నీకు చాక్ బోర్డు ఉంటే, నీవు ఒక డయాగ్రామును ఉపయోగించవచ్చు. "యేసు" అని ఒకవైపు "క్రీస్తు" అని మరోవైపు వ్రాయి. యేసుక్రింద 22; క్రీస్తు అనే దానిక్రింద 25-31వ. మరల "యేసు" అని 32-33 వచనాలు, క్రీస్తు అని 34-35 వచనాలు. పేతురు ప్రసంగం యొక్క అత్యున్నత స్థితి: యేసే క్రీస్తు అనేది!




నీకు వ్రాయడానికి బోర్డులేకుంటే, ఒక చేతిని "యేసు" అను; రెండవ దానిని "క్రీస్తు" అను పేతురు ఏ పదాన్ని చర్చించితే ఆ చేతిని చాపు. 36వ వచనానికి వచ్చినప్పుడు - రెండు చేతులు కలిపి గట్టిగా పట్టుకొని: యేసు క్రీస్తు అని అంటే ఒక్కరే అని చెప్పు.

---

సూచనలు

[1]"సువార్త" - గ్లోజరీలో చూడు. [2]1:26లో వలే, "పదునొకరు" తక్కిన అపొస్తులులనుగూర్చి చెప్పబడింది. [అపొస్తులులనందరిని సూచించడానికి "ఆ పన్నిద్దరు" (6:2)] అనబడుతుంది. ఈ ప్రసంగం ముగిసిన తరువాత జనసమూహం అపొస్తులులనందరిని అడిగినట్టు వ్రాయబడింది (2:37). ఒక వేళ పేతురు ప్రసంగించితే, దానిని తక్కిన అపొస్తులులు యితర భాషల్లో తర్జుమా చేసే అవకాశముంది. లేక పేతురే అందరికి ఎరుకైన కొయినే గ్రీకులో మాట్లాడియుండవచ్చు. [3]యెరూషలేములో కాపురమున్నవారు తాత్కాలికంగా పండుగకొరకై వచ్చినవారు. [4]సూర్యోదయంనుండి యూదులు లెక్కించడానికి ఆరంభిస్తారు. "The third hour of the day" అంటే, ఉదయమై అప్పటికి మూడు గంటలయ్యింది. అంటే- సుమారు 9.00గంటలవేళ. [5]ఎక్కువ మంది 10 గంటలలోపు పండుగ దినాల్లో తినరు త్రాగరు. [6]పేతురు Septuagint నుండి కోట్ చేశాడు. "Septuagint" ను గ్లోసరీలో చూడు. అనేక మంది వాఖ్యాన కర్తలు రెండు వాస్తవాలను అలక్ష్యం చేస్తారు. 1. Septuagint ఆది లేక మూలగ్రంథం ఎలాగుందో మనకు నూటికి 100 పాళ్లుగా తెలియదు. Septuagint అని మనకున్న దానికంటే మరి సన్నిహితంగా

పేతురు పలుకులు ఉండవచ్చు. 2. పేతురు దైవప్రేరేపణతో పలికినవాడు. **Septuagint** కు తన మాటలకు ఒకవేళ వ్యత్యాసం వచ్చిందంటే - ఆ మాటలయొక్క భావమేమో ప్రేరేపణతో వివరించుతున్నాడన్నమాట. గనుక పేతురు మాటలకు **Septuagint** కు వ్యత్యాసాన్ని చూపనవసరంలేదు. [7]యోవేలు 2:28లో "అంత్యదినములనే ప్రయోగం లేదు;'' "తరువాత"అని ఉంది. ఈ రెండు పదప్రయోగాల్లో కూడా కాలమే సూచింపబడింది. అంత్యదినములనే మాటలు యెషయా మీకాలు ప్రయోగించారు (యెషయా 2:2; మీకా 4:1). అయితే దైవప్రేరేపణను బట్టి, యోవేలుకూడా "అంత్యదినములు" అనే భావంతోనే మాట్లాడినట్టు పేతురు తెలుపుతున్నాడు. [8]''అంత్యదినముల"నే దాన్ని యూదామతం యొక్క యుగాంతానికి ప్రయోగించే మార్గం ఉంది. ఆయితే శ్రోతలకు అది ఎలాగు గ్రహింపౌతుందో, దాన్నిబట్టి మనం అర్థం చేసికోవలసిన అవసరముంటుంది. గనుక "అంత్యదినముల" నేది మెస్సీయా పరిపాలనను సూచిస్తుందనేదాన్ని తీసికొందాం. [9]1కొరింథీ. 10:11; హెబ్రీ. 9:26; 1పేతురు 1:20; 1యోహాను 2:18లను కూడా చూడు. [10]యేసు వెయ్యేండ్ల పరిపాలన యెరూషలేములోనుండి కొనసాగబోయేది యింకా ముందున్నదని - దాన్ని నమ్మేవారు తలంచుతారు.

[11]ఈ వెయ్యేండ్ల పరిపాలన నమ్మే వ్యాఖ్యానకర్తలు యోవేలు మాటల ప్రభావాన్ని తప్పించుకొంటానికి తడబడతారు. కాని ప్రవక్తయైన యోవేలు ద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏదనగా - "అంత్యదినములయందు ...'' "దానినిగూర్చి నాకు జ్ఞాపకం వస్తుందనిగాని ..." "ఇది దానివంటిదనిగాని"; "అయితే యిది ..." అని గాని పేతురు అనలేదు. [12]ఇక్కడను 33 వ వచనంలోను "కుమ్మరించెదను" అనే మాటను పట్టుకొని - బాప్తిస్మమంటే - ముంచడమే కావలసిన అవసరంలేదని కొందరు నిరూపించ ప్రయత్నిస్తారు. కుమ్మరిస్తే చాలునట! అయితే అపొస్తలుల మీదికి పరిశుద్ధాత్మ దిగివచ్చిన విధానాన్ని అలంకార భావంతో "బాప్తిస్మముపొందిరి" (1:5); ''నిండినవారై''రి (2:4), "కుమ్మరింపబడి"రి (2:17) అనడం జరిగింది. పరిశుద్ధాత్మ వ్యక్తియైయున్న కారణాన్ని, ఆయన్ను అక్షరార్థంగానైతే కుమ్మరించే వీలులేదు. ఈ పాయింటుమీద ఎవరైనా నన్ను సవాలుచేసినట్టయితే, నేనొక గ్లాసు తీసికొని, దానిలో ఒక చిన్నరాయివేసి, అపొ. 1, 2లకు సాదృశ్యంగా, ఆ రాయి పూర్తిగా మునిగే వరకు నీరుపోసి, దాన్ని నింపుతాను. [13]తరువాత కార్యగ్రంథంలో పేతురు, పౌలులు దర్శనాలు చూచారు (10:17; 16:9). "కలలు" అనే పదం ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. అయితే కొన్ని దర్శనాలు - రాత్రుల్లో వచ్చాయి (22:11; 27:23). ఒకవేళ ఈ రాత్రి దర్శనాలే ప్రేరేపింపబడిన కలలైయుండవచ్చు. [14]యోవేలు 2:29లో "నా దాసులమీదను" అనే ప్రయోగం అక్షరార్థంగా దాస్యంలో ఉన్నవారిని సూచించియుండవచ్చు. అంటే, శారీరక బానిసత్వంలో ఉండి క్రైస్తవులైన వారిని అది సూచించవచ్చు. [15]యోవేలు పలికిందంతా పెంతికొస్తు దినాన జరిగింది. ఉదాహరణకు, నాకు తెలిసినంతవరకు, కలలుగాని, దర్శనాలుగానిలేవు (17 వ.). అందువలన, పేతురు ఏమంటున్నాడంటే - "పెంతికొస్తు దినాన జరిగింది యోవేలు ప్రవచనంయొక్క నెరవేర్పు ఆరంభం" అని. [16]వరాలు కుమారులు కుమార్తెలకు వాగ్దానం చేయబడ్డాయి (17 వ.). స్త్రీ, పురుషులకు (18 వ.). తరువాత స్త్రీలకు అద్భుత శక్తులు యివ్వబడ్డాయి (అపొ. 21:9). [17]"యవ్వనులకు, వృద్ధులకు" వరాలు వాగ్దానం చేయబడ్డాయి (17 వ.). [18]బానిసలు కూడా అందులో చేర్చబడ్డారు (18 వ.). [19]అసలు రచనలో "సర్వశరీరులు" అని ఉంది (**KJV** ని చూడు). జంతువులు, చేపలు, పక్షులుకూడా యిందులో చేర్చబడ్డాయి (1 కొరింథీ. 15:39)! [20]ప్రవక్త అనే మాటను గ్లోసరీలో చూడు.

[21]పాత నిబంధనలోని అనేక భాగాలు ప్రవచనపు భాషను సూచిస్తున్నాయి. ఉదాహరణకు, దానియేలు 7-12 ఈలాటి భాషకు అత్యున్నతమైన మాదిరి ప్రకటన గ్రంథం. ఆది బాషలో ప్రకటన గ్రంథం "The *apokalupsis* of Jesus Christ ...'' అని ప్రారంభమౌతుంది. [22]Anthony Lee Ash, *The Acts of the Apostles,* Part 1, The Living Word Commentary, ed. Everett Ferguson (Austin, Tex., Sweet Publishing Co., 1979), 48. [23]అదే భాష ప్రకటన 6:12-14లో "ఉగ్రత మహాదినము" అంటూ ప్రయోగింపబడింది. అదే విధంగా 2 పేతురు 3:10లో లోకాంతాన్ని సూచిస్తుంది. [24]పాఠంలో గుర్తించిన పరిస్థితికాకుండ, యోవేలు క్రీ.శ. 70లోని యెరూషలేము నాశనాన్నిగూర్చి సూచించే అవకాశముంది. ఆ దినాన "యేసు నామమున పిలువబడినవారు'' (అంటే, క్రైస్తవులు) నాశనం చేయబడకుండ తప్పింపబడ్డారు, క్రీస్తుయొక్క ప్రవచనాన్నిబట్టి హెచ్చరింపబడినవారై రోమాసైన్యం సమీపించేదానికి ముందే, వారు పట్టణంలోనుండి పారిపోయారు. వాక్యానికి యిది ప్రతికూలం కాకపోయినా, పాఠంలో చూపించబడినదే బాగుందంటాను. [25]యోవేలు ప్రవచనంలో ఉన్నదంతా పెంతెకొస్తు రోజున నెరవేర్చబడిందని ముందుగా అనుకున్నాం. 19నుండి 21వ వచనంవరకు లోకాంతంనుగూర్చి సూచించుతుందంటే, అనుకూలంగానే ఉంటుంది. ఎందుకంటే క్రైస్తవ యుగాన్నిగూర్చి అది సంక్షిప్తంగా సూచించినట్టు-పెంతెకొస్తు దినంనుండి యుగాంతంవరకు. [26]యేసు మరణం చుట్టు ఆవరించియున్న సంభవాలు 19-20 వచనాల్లో చిత్రింపబడిన సంభవాలను

పోలియున్నట్టు కొందరు వ్యాఖ్యాన కర్తలన్నారు. [27]"ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయడం" అనేది కేవలం నోటిపలుకులే కాదు (మత్తయి 7:21). దీనికి మంచి క్రాస్ రిఫరెన్స్ ఏమంటే - అపొ. 22:16. అక్కడ అననియ సౌలుతో, "నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మముపొంది, నీ పాపములు కడిగివేసికొనుము". [28]నజరేయుడంటే, నజరేతు అనే పట్టణస్థుడని (**KJV, NIV**లను చూడు). యేసు అనేది ఆనాటి సాధారణమైన పేరు. అందువలన యే యేసును గూర్చి పేతురు మాట్లాడుతున్నాడో చూపడానికి "నజరేయుడైన" అనే పదాన్ని ఉపయోగించాడు. [29]అద్భుతములు, మహత్కార్యములు, సూచక క్రియలు - "శక్తి" అని అర్థమిచ్చే గ్రీకు మూలంనుండి వచ్చాయి. మహత్కార్యమంటే ఏమి జరిగిందో చూపిస్తుంది; అద్భుతం అంటే దాని ఫలితాన్ని చూపుతుంది. సూచక క్రియ అనేది దాని ఉద్దేశాన్ని సూచిస్తుంది. అవి జరిగించే వారితో దేవుడు ఉన్నాడని గురుతు (హెబ్రీ 2:4ను గుర్తించు). [30]ఆయన బెయెల్జెబూలువలన మహత్కార్యాలు జరిగిస్తున్నాడని పరిసయ్యులు ఆయనమీద నేరం మోపారు (మత్తయి 12:24), అయితే ఆయన వాటిని జరిగించలేదని చెప్పలేకపోయారు (లూకా 11:15).

[31]సమాధిని చూడదలచుకొంటే ఎవడైనా పోయి చూడ వచ్చు (యోహాను 20:5). [32]నేను యిది వ్రాస్తున్నప్పుడు క్రీడారంగంలో ప్రఖ్యాతిగాంచిన ఒకడు **U. S.** కోర్టులో హత్యచేసినందుకు తీర్పు తీర్చబడుతున్నాడు. **U. S**లో ఆ దినాల్లో జీవించుతూ అతన్నిగూర్చి యెరుగని వారుండటం అసాధ్యం. అదేవిధంగా యేసునుగూర్చికూడా. [33]యూదులు జనాంగంగా యేసును నిరాకరించారన్న సంగతిని పేతురు నొక్కి చెప్పాడు (యోహాను 1:11). అందువలన ఆయనను సిలువేసిన దోషం అందరిది - వారెక్కడ నివసించినాసరే. [34]ఆది భాషలో "చట్టంలేని మనుష్యులని" ఉంది - అంటే దేవుని ధర్మశాస్త్రంలేని అన్యజనులు కావచ్చు. వాస్తవంగా ఆయనను సిలువకు మేకులతో కొట్టింది - రోమా సైనికులు [35]దేవునికి అన్ని ముందుగానే తెలుసు అనే దానికిని, మానవ స్వాతంత్ర్యాన్ని - బాధ్యతను ఆలోచన చేయడంలో బైబిలు అంశం సవ్వాలుగానే ఉంది. ఇది మనకు సమస్యగా ఉందేమోగాని, పేతురుకుగాని అతని శ్రోతులకుగాని అది సమస్యగాలేదు. [36]యేసు మృతిపొందినప్పుడు, తన మరణ పునరుత్థానాలనుగూర్చి ఆయన ముందుగా చెప్పినా, తన అనుచరులు ఆయనను విడిచివెళ్ళారు. ఆయన అనేకసార్లు ఈ సంగతిని వారికి తెలిపారు (మార్కు 8:31; 9:12, 31; 10:33; లూకా 17:25; 18:31-33). [37]పేతురు తన రెండవ ప్రసంగంలో (3:18) యేసు శ్రమనొందిన సేవకుడని సూచించాడు. అపొ. 2:40 పేతురు ప్రసంగంలోని సంగ్రహ సమాచారమే మనకందింపబడినట్టు కన్పిస్తుంది. కార్యగ్రంథంలో పేతురు చెప్పిన సందేశాన్ని తిరిగి చెప్పకుండ, మిగిలిన సమాచారాన్ని తెలుపుతున్నట్టు కన్పిస్తాడు. [38]పునరుత్థానాన్ని నమ్మనివారు ఈ ప్రశ్నకు యింకా సమాధానం చెప్పవలసియుంటుంది. క్రైస్తవ్యాన్ని నిరర్థకం చేయడానికి, యేసు దేహం దొంగిలింపబడిందనేవారు, దాన్ని తెచ్చి ఆ శ్రోతలముందు పడవేయవలసియుంటుంది. సమాధి కాళీయైన ఉదయమే, అది ఖాళీగా ఉన్నట్టు అందరికి తెలిసిపోయింది. యేసు స్నేహితులుగాని, శత్రువులుగాని దాన్ని తీసికొనిపోయి ఉండాలి. ఎవరు తీసికొని పోయినా, అది అక్కడ లేదు. అయితే పేతురు సున్నితంగా సమాధానం చెప్పుతున్నాడు - ముందుగా ప్రవచింపబడినట్టే, యేసు లేపబడ్డారు. [39]**RSV** ఈ సందర్భంలో ఆది భాషను అనుసరించింది. [40]జన్మ సమయంలో చిక్కులు కలుగవచ్చుగాని మమూలు సందర్భంలో, చెప్పిన సంగతి సత్యమే.

[41]పునరుత్థానానికి మరి యే యితర రుజువులు లేకపోయినా, అద్భుతంగా వారి జీవితాలమార్పే చాలినంత రుజువుగా ఉంటుంది. పునరుత్థానం కాకుండ వారి జీవితాల్లో జరిగిన ఆ మార్పుకు మరి ఏ వివరణ సరిపోదు. [42]అపొ. 3లో, మోషే, యెషయా మొదలైనవారి ప్రవచనాలను పేతురు చూపుతున్నాడు. తన తొలి ప్రసంగంలో పేతురు యితర ప్రవచనాలను ఎత్తి చెప్పియుండవచ్చును. గాని లూకా వాటిని దాఖలు చేయలేదు. [43]కీర్తనలు 16:8-11 పేతురు **Septuagint** నుండి కోట్‌చేశాడు గనుక హెబ్రీలోనుండి నేరుగా తర్జుమా చేయబడిన పాత నిబంధనకును - దానికిని పదాల వ్యత్యాసముంటుంది. అదేమో గ్రీకులోనికి తర్జుమా - మనవద్ద ఉన్నవి ప్రాంతీయ భాషలకు తర్జుమా. [44]ఆది భాషలో "***Psuche***" ఆత్మ అనే మాటకు మామూలు పదం. [45]**KJV**లో పొరపాటు తర్జుమా "నరకం" అని వుంది. ఆది భాషలో యిక్కడ "**Gehenna**" అని లేదు (దుష్టుల నిత్యనివాసం అది - నరకం) యిక్కడ Hades అనివుంది.- వీటిని గ్లోసరీలో చూడు. [46]దావీదుకు మూలపురుషుడనే మాట - అసాధారణమైనది. దావీదు ఇశ్రాయేలీయులకు ఆత్మ సంబంధమైన తండ్రులలో ఒకడనే భావంతోనే పేతురు ఈ సంగతిని ఉపయోగించాడేమో! [47]1 రాజు 2:10; నెహెమ్యా 3:16లు చూడు. దావీదు సమాధియొక్క ముఖద్వారంనొద్ద హేరోదు తెల్ల చలువరాయితో గొప్ప కట్టడం కట్టాడు. పట్టణంలో అది ప్రాముఖ్యమైన దృశ్యం. [48]దావీదు జీవితాన్ని చదివేటప్పుడు మనం ఈ ప్రాముఖ్యమైన విషయాన్ని మరచిపోవచ్చు. 1 సమూ. 16:13లో (2 సమూ. 23:2) లో యెహోవా ఆత్మ దావీదు

మీదికి వచ్చెను అని వివరించబడింది. "ప్రవక్త" అనే మాటను పాత నిబంధనలో దావీదునకు వినియోగించక పోయినను దావీదు ప్రవక్తయని యూదులు గ్రహించిరి. [49]2 సమూ. 7లోని వాగ్దానాలు కొంతవరకు సొలొమోనునందు నెరవేర్చబడ్డాయి. కీర్తనలు 132:11 చూడు. దావీదు వంశావళిలో వచ్చిన క్రీస్తు - మత్తయి 1:1-16. [50] క్రీస్తు అనే మాట తొలిగా కార్యగ్రంథంలో ప్రయోగింపబడింది యిక్కడే!

[51]తాను వ్రాసిన వర్తమానమేదో దావీదుకు పరిపూర్ణంగా తెలియవలసిన అవసరంలేదు. ప్రవక్తలు, దైవ ప్రేరేపితులై తమకు అర్థంకాని సంగతులనే తరచుగా మాట్లాడారు. తరువాత వారి మాటలు, ప్రేరేపింపబడినవారి మాటలద్వారానో, లేక రచనల ద్వారానో అవి వ్యాఖ్యానించబడ్డాయి. [52]యేసు దేహం సమాధిలో ఉన్నది ఒక నిండురోజు, దానికి యిటు, అటు ఉన్న రోజుల్లోని భాగాలు. వీటిని యూదులు మూడు దినాలుగా లెక్కిస్తారు. [53]NIV "Hades" ని "సమాధి" అని వ్యాఖ్యానించారు. హెబ్రీలో కీర్తన 16ను చూస్తే "Sheol" అని ఉంది - అది సమాధిని సూచింపవచ్చు. అలా, వారు యేసు దేహం కుళ్లుపట్టదనే భావననే చూపారు. నేను పేతురు వర్తమానాన్ని తీసికొన్నాను. అపొ. 2లో పేతురు "Hades" అనే పదాన్ని ఉపయోగించాడు. [54]బైబిల్లో కొందరు మృతులలోనుండి లేపబడిన వారున్నారు. వారు తాత్కాలికంగా సమాధిని, పాతాళాన్ని తప్పించుకొన్నారు. వారు తిరిగి చనిపోయారు గనుక - సమాధి, అదృశ్యలోకం (పాతాళం) వారిని తిరిగి బంధించాయి. మృతులలోనుండి లేపబడిన తరువాత చనిపోనివారు - యేసు ఒక్కరే! [55]ఈ లోకానికి సంబంధించి, కష్టాలు, శ్రమలనే యేసు వారికి వాగ్దానం చేశారు (యోహాను 15:18-21). ఆయన ముందుగా తెలియ జేసిన హింస త్వరలోనే ప్రారంభం కానున్నది (అపొ. 4:1-3). కడకు, పేతురుయొక్క శ్రోతలయెదుట నిలిచినవారిలో ఒకడు తప్ప తక్కిన వారందరు తమ విశ్వాసంకొరకు చంపబడబోతారు. [56]తన శత్రువులతో మాట్లాడే సమయంలో ప్రభువైన యేసు ఈ లేఖన భాగాన్ని ఉపయోగించారు (మత్తయి 22:43). ఆది క్రైస్తవ లేఖికులకు యిది యింపైన లేఖనం - (1 కొరింథీ. 15:25; ఎఫెసీ. 1:20, 22; హెబ్రీ. 1:13; 5:6-10). [57]రెండు స్థలాల్లోను గ్రీకులో *kurios* అనే పదమే ఉపయోగింపబడింది. హెబ్రీలో కీర్తనలు 110:1 - "Jehovah" లేక "Yaweh" అనే పదం ఉపయోగించిన తరువాత "adonai" (Lord) అనేది ఉపయోగింపబడింది. పేతురు గ్రీకు తర్జుమాలోనుండి కోట్‌చేస్తున్నా, తర్జుమాదారులు రెండు పదాలను ఉపయోగించారు - ఎందువలనంటే-పరిశుద్ధాత్మ మనస్సులో రెండు వేరైన పదాలున్నాయి గనుక! [58]ఇటుపైన క్రొత్త నిబంధనలో "దావీదు" సింహాసనమనిగాని, దానికి సమానమైన పదాలుగాని వాడబడలేదు. ఇక యిక్కడనుండి దేవుని క్రీస్తు సింహాసనమని చదువుతాం. [59]క్రీస్తు తిరిగి వచ్చి యెరూషలేములో సింహాసనం వేసికొని వెయ్యి సంవత్సరాలు, (దావీదు సింహాసనం అని వారు పిలిచే దానిమీద కూర్చుండి) పాలిస్తాడని-వెయ్యేండ్ల పరిపాలనా వాదులంటారు. క్రీస్తు రాజ్యాన్ని యిప్పటికే ఏలుతున్నారని, ఆయన సింహాసనం పరలోకంలో. వేయబడియుందని వారు గ్రహించలేకపోతున్నారు. [60]"దేవుడు నియమించెను" అనే మాటలకు అర్థం-పునరుత్థానానికిముందు యేసు మెస్సీయా కాడనికాదు. పునరుత్థానానికిముందే యేసు మెస్సీయాగా గుర్తింపబడ్డారు (మార్కు 14:61-62). అయితే దేవుడు ఆయనను మృతులలోనుండి లేపి, మానవాళికి అందరికి ఎరుకపరచేలా చేశాడని దీని భావమే (రోమా. 1:4).

# కార్యగ్రంథం 2లో 3000 మంది రక్షింపబడిందెలా?

పెంతెకోస్తు

12 అపోస్తలులు

దేవాలయం



యేసే క్రీస్తు

. అద్భుతములు

. ప్రవచనం

. పునరుత్థానం

. పరిశుద్ధాత్మ

కుమ్మరింపు

1. క్రీస్తునుగూర్చి వినడంద్వారా.
2. క్రీస్తునందు విశ్వాసముంచడంద్వారా.
3. క్రీస్తుకు విధేయులవ్వడంద్వారా మారుమనస్సుపొంది ...బాప్తిస్మం పొందారు.
4. క్రీస్తుకు వెంటనే విధేయత చూపడంద్వారా.
5. క్రీస్తు సంఘానికి చేర్చబడడంద్వారా.
6. క్రీస్తుతో కొనసాగడంద్వారా.

# కార్యగ్రంథంలో మార్పుపొందినవారి ఉదాహరణలు

| ఎకటింపబడింది | నమ్మారు | మారుమనస్సు పొందారు | ఒప్పుకున్నారు | బాప్తిస్మంపొందారు | రక్షింపబడ్డారు |
|---|---|---|---|---|---|
| యూదులు అపొ. 2 | "వారు హృదయమున నొచ్చుకొని" (37 వ.) | "మారుమనస్సు పొంది" (38వ.) | "యేసు క్రీస్తు నామమున" (38 వ.) | "బాప్తిస్మముపొందుడి" (38 వ.) "బాప్తిస్మము పొందిరి" (41 వ.) | "పాపక్షమాపణ |
| సమరయులు అపొ. 8 | "వారతని నమ్మి" (12 వ.) | | | "బాప్తిస్మము పొందిరి" (12 వ.) | |
| ఐతియొపీయుడు అపొ. 8 | "నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల" (37 వ.) | | "యేసుక్రీస్తు దేవుని కుమారుడని (37 వ.) ఒప్పుకొనుచున్నాను" | "బాప్తిస్మమిచ్చుటకు" (36 వ.) "బాప్తిస్మమిచ్చెను" (38 వ.) | "ఆనందించుచు తన మార్గమున వెళ్లెను" (39 వ.) |
| సౌలు అపొ. 9; 22:26 | | ఉపవాసముండి ప్రార్థించుచుండెను (9:9, 11) | "ప్రభువా" (9:5) | "బాప్తిస్మము పొందెను" (9:18); "బాప్తిస్మము పొంది" (22:16) | "నీ పాపములను కడిగివేసికొనుము" (22:16) |
| కొర్నేలి అపొ. 10; 11 | "విశ్వాసముంచు వాడెవడో" (10:43) | "జీవార్థమైన మారుమనస్సు" (11:18) | | "బాప్తిస్మము పొంద" (10:48) "ఆజ్ఞాపించెను" (10:48) | "పాపక్షమాపణ" (10:43) |
| లూదియ అపొ. 16 | | | | "బాప్తిస్మము పొందినప్పుడు" (15 వ.) | |
| చెరసాల నాయకుడు అపొ. 16 | "విశ్వాసముంచినవాడై" (34 వ.) (31 వ. చూడు) | "వారి గాయములను కడిగి" (33 వ.) | | "బాప్తిస్మము పొందిరి" (33 వ.) | "రక్షణ పొందుదురు" (31 వ.) "ఆనందించెను" (34 వ.) |
| కొరింథీయులు అపొ. 18 | "విశ్వసించి" (8 వ.) | | | "బాప్తిస్మము పొందిరి" (8 వ.) | |